క్లుప్తంగా

నేడు 'జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం

క్రోసూరు: స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మధ్యాహ్నం 2 గంటలకు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అన్న అంశంపై అవగాహన కార్యక్రమం జరుగుతుందని ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వెంకటేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తప్పక హాజరుకావాలని పేర్కొన్నారు.

వైఎస్సార్ సీపీలో భారీగా చేరికలు



పెదకూరపాడు: రామాపురం గ్రామంలో టీడీపీకి చెందిన 25 కుటుంబాలు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఆధ్వర్యంలో బుధవారం రాత్రి వైఎస్సార్ సీపీలో చేరాయి. వారికి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన, ఎమ్మెల్యేగా తాను చేస్తున్న మంచి పనులు చూసి టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి భారీగా వలసలు పెరిగాయన్నారు. పార్టీలోకి వస్తున్న ప్రతి ఒక్కరిని సాదరంగా ఆహ్వానిస్తున్నామన్నారు. అందరూకలిసి కట్టుగా వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. గర్నెపూడి కృష్ణయ్య, యశోధ, రవి, జొన్నలగడ్డ నాగార్జున, లిల్లి బాబు, వేళంగిణిరాజు, అమృతమ్మ, రేఖ, దేవి, రాములు, కృష్ణవేణి, సామేలు, రూతమ్మ, విజయరాజు, మరియజ్యోతి, మరియదాసు, నందిగామ శ్రీవిద్య, సంతోషమ్మ, బ్లెస్సి తదితరులు పార్టీలో చేరారు.

ఘనంగా లంబోధరుడి నిమజ్జనోత్సవం



సత్తెనపల్లి: పట్టణంలోని వడ్డవల్లి పీర్లచావిడి వద్ద వడ్డవల్లి గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 18 అడుగుల వినాయకుని విగ్రహం వద్ద బుధవారం భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యుత్ దీపాల అలంకరణతో వడ్డవల్లి ప్రధాన వీధుల్లో వినాయకుని విగ్రహం ఊరేగింపు నిర్వహించారు. తీన్మార్, డీజే, కనక తప్పెటతో గార్లపాడు రోడ్ లోని గుంటూరు బ్రాంచ్ కాలవలో నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు.

విద్యా సామగ్రి పంపిణీ



సత్తెనపల్లి: రోటరీ క్లబ్ ద్వారా వార్డులో అనేక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని 23వ వార్డు కౌన్సిలర్ ఆకుల రమేష్ అన్నారు. కన్స్యూమర్స్ ఆర్గనైజేషన్ ప్రతినిధి తుమ్మల వెంకటేష్ జన్మదినం సందర్భంగా వెంకటపతి నగర్‌లోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బుధవారం నోట్ బుక్స్, పెన్నులు, జామెంట్రీ బాక్సులు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ బాపతు శ్రీనివాసరెడ్డి, జోనల్ చైర్మన్ బెల్లంకొండ నాగ సాయి ప్రసాద్, అధ్యక్షుడు మాతంగి సాంబశివరావు, సెక్రటరీ సరికొండ రమాదేవి, ట్రెజరర్ వనమా నాగేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తంగెళ్ళపల్లి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

గంజాయి కేసులో నిందితుడి అరెస్ట్

నరసరావుపేట టౌన్: గంజాయి విక్రయం కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి అతడి వద్ద నుంచి రెండు కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు టూటౌన్ సీఐ వీరేంద్ర బాబు బుధవారం తెలిపారు. అందిన సమాచారం మేరకు పెదచెరువు మొదటి లైన్‌లో తనిఖీలు నిర్వహించి అక్రమంగా గంజాయి కలిగిఉన్న నాదెండ్ల మండలం భుక్కాపురం గ్రామానికి చెందిన అల్లం శివశంకర్‌ను అరెస్ట్ చేశామన్నారు. ఈ మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్ల సీఐ తెలిపారు.

ప్రజలందరికి నాణ్యమైన వైద్యం

- ఎమ్మెల్యే నంబూరు శంకరరావు
- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు



గుడిపూడిలో వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ యూఎస్ఎల్ కవిత



గుడిపాడులో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యుడు

అమరావతి: ప్రజలందరికీ నాణ్యమైన వైద్యం అందించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పథకం అమలు చేస్తున్నారని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. బుధవారం అమరావతి-2 సచివాలయ పరిధిలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు మాట్లాడుతూ.. పేదవాడికి ఉచితంగా నాణ్యమైన వైద్యం అందించేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలు చేస్తున్నామన్నారు. 66 రకాల వైద్య పరీక్షలతో పాటు 108 రకాల మందులు కూడా ఉచితంగా ఇస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వాసుపత్రులలో గైనకాలజిస్టు, జనరల్ సర్జన్‌తో పాటు వివిధ రంగాల్లో నిపుణులైన డాక్టర్లు అందుబాటులో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల హనుమంతరావు, జెడ్పీటీసీ కరుణకుమారి, జెడ్పీ కో-ఆప్షన్ మెంబర్ షేక్ హుష్మీ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భవిరిశెట్టి హనుమంతరావు, వైఎస్సార్ సీపీ జేసీఎస్ అధ్యక్షుడు నాయుడు రాంబాబు, గ్రామ సర్పంచ్ రాజేశ్వరీతో పాటు వైద్యాధికారులు, అమరావతి సచివాలయం-2 పరిధిలోని రోగులు, అత్తలూరు సీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

గుడిపాడులో వైద్య శిబిరం..

గుడిపాడు(క్రోసూరు): మండలంలోని గుడిపాడు గ్రామంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎంపీపీ పి.కోటయ్య, జెడ్పీటీసీ షేక్ జమీలా గఫూర్ ప్రారంభించారు. ఆరోగ్యశాఖ, ఐసీడీఎస్ ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌వో చంద్రశేఖర్ సందర్శించారు. ఈఎన్‌టీ డాక్టర్ సురేఖ, డాక్టర్ విశ్వనాథ్, డాక్టర్ బీఎస్ రమాదేవీ, డాక్టర్ బాల అంకమ్మబాయి, డాక్టర్ సిరి చందన, డాక్టర్ సాద్, సీహెచ్‌వో సాంబశివరావు, ఆరోగ్యవిస్తరణాధికారి శిఖాశ్యాంసన్, సూపర్‌వైజర్లు శివుడు, అమరజ్యోతి, ఏఎంసీ వైస్ చైర్మన్ గార్లపాటిదాసు, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వెలది అప్పారావు, సొసైటీ సభ్యుడు షేక్ ఖాజా, సర్పంచ్ దేశిరెడ్డిసత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

420 మందికి వైద్యసేవలు

బెల్లంకొండ: మండలంలోని పాపాయపాలెం గ్రామంలో 'జగనన్న ఆరోగ్య సురక్ష' వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. శిబిరంలో 420 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేసినట్లు స్థానిక పీహెచ్‌సీ వైద్యుడు అముసు ధూర్ పేర్కొన్నారు. జనరల్ విభాగంలో 249 మందికి, కంటి వైద్య సేవలు 140, గర్భిణులు 21, ప్రసూతి వైద్య సేవలు 10 మందికి అందించామన్నారు. ఐసీడీఎస్ సిబ్బంది పౌష్టికాహారం స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో జనరల్ సర్జన్ వైద్యులు రాజేష్, స్త్రీ ప్రసూతి వైద్యులు సుదీప్తిని, ఈఎన్‌టీ స్పెషలిస్ట్ డా.చంద్రబాబు, జనరల్ ఫిజీషియన్ డా.సాయికృష్ణ, వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.వెంకటరెడ్డి, గ్రామ సర్పంచ్ చిమటా మాధవి ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పేదలకు ఉచితంగా అత్యుత్తమ వైద్య సేవలు – రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు

రాజుపాలెం(నకరికల్లు): పేదలకు అత్యుత్తమ వైద్య సేవలు ఉచితంగా అందించడంతో..వారికి ఆర్థిక ఉపశమనం లభిస్తుందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. దేచవరం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని మంత్రి అంబటి రాంబాబు ప్రారంభించారు. ప్రతీ కుటుంబం పరిపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్నదే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ లక్ష్యమన్నారు. వైద్య శిబిరంలో అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ముందుగా వైద్య శిబిరాన్ని పరిశీలించి, వైద్యులతో మాట్లాడారు. వైద్య సేవలు పొందేవారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి, జెడ్పీటీసీ జూనెబోయిన హరీష్, ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. కుంకలగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో దేచవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం జరిగింది. స్పెషలిస్టు డాక్టర్లు పువ్వాడ సూర్యనారాయణ (జనరల్ సర్జన్), కె.రామ్మోహన్‌రెడ్డి(ఈఎన్‌టీలు) 504 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. అందులో 160 మందికి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి, మందులను అందించారు. 150 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. త్వరలో కళ్లజోళ్లు అందజేస్తామని తెలిపారు. పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ సీహెచ్ వెంకటేశ్వర్లు, డాక్టర్ పి.నారాయణ వైద్య సేవలు అందించారు.

ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయం

సత్తెనపల్లి: ప్రజల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయమని 8వ వార్డు కౌన్సిలర్ గుజ్జర్లపూడి ప్రమీల అన్నారు. పట్టణంలోని 8వ వార్డులో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది వివిధ రకాల పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వీ గుజ్జర్లపూడి గ్రేసెస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

342 మందికి వైద్య పరీక్షలు

రాజుపాలెం: అంచులవారిపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం బుధవారం జరిగింది. స్పెషలిస్టు డాక్టర్లు లక్ష్మణరావు(పిల్లల డాక్టర్), సుష్మ(గైనకాలజిస్టు) 342 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. అందులో 289 మందికి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. 130 మందికి కంటి పరీక్షలు చేశారు. త్వరలో కళ్లజోళ్లు అందిస్తామని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రవితేజనాయక్, డాక్టర్ కిషోర్ వైద్య సేవలు అందించారు. శిబిరాన్ని సర్పంచ్ అంచుల రామాంజనేయులు ప్రారంభించారు.

హెల్త్‌కార్డులు అందజేత

అచ్చంపేట: మండలంలోని కోగంటివారిపాలెంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని తహసీల్దారు సీహెచ్ పద్మాదేవి ప్రారంభించారు. వైద్యపరీక్షలు చేయించుకున్నవారికి హెల్త్‌కార్డులు అందజేశారు. గ్రామంలో మొత్తం 293 మందికి ఆరోగ్య పరీక్షలు చేశారు. 113మందికి కంటి పరీక్షలు చేశారు. 105మందికి కళ్లజోళ్లు పంపిణీ చేశారు. ఇద్దరి మహిళలను గర్భిణులకు నిర్ధారణ చేసి, వారికి తగు జాగ్రత్తలు వివరించారు. 12 మందికి మెరుగైన వైద్యం కోసం ఎంపిక చేశారు. వైద్యాధికారులు డాక్టర్ ఇన్నారావు, డాక్టర్ రాంబాబు, ప్రత్యేక వైద్యులు డాక్టర్ సుమత్ర, డాక్టర్ రాజేష్ వైద్య పరీక్షలు చేశారు. సర్పంచ్ బోనం నాగిరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ సీహెచ్ ఎస్సార్కే సాయిరెడ్డి, పీహెచ్‌సీ సిబ్బంది శివనాగేశ్వరి, పి.వెంకట్రావు, పద్మావతి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి భరోసా..

సత్తెనపల్లి: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని మండలంలోని గుడిపూడిలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ కట్టా సాంబయ్య పాల్గొని, మాట్లాడారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తుందన్నారు. వైద్యులు డాక్టర్ యు.శ్రీలక్ష్మి కవిత, డాక్టర్ ఎస్‌వీఎస్ సాయి తేజరెడ్డి, డాక్టర్ వీఆర్ బాబు, డాక్టర్ హరీష్ 423 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. 33 మందిని మెరుగైన వైద్యం కోసం ఉన్నత వైద్యశాలకు రిఫర్ చేశారు. 741 మందికి ల్యాబ్ పరీక్షలు నిర్వహించారు. 98 మందికి నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించి 78 మందికి కళ్లజోళ్లు పంపిణీ చేశారు. 14 మందికి నేత్రాలకు మెరుగైన వైద్యం కోసం రిఫర్ చేశారు. మండల జేసీఎస్ ఇన్‌చార్జ్ బొంతు వెంకటరెడ్డి, సర్పంచ్ తొరటి తిరుపతయ్య, ఎంపీటీసీలు వజ్రాల రోశిరెడ్డి, మర్రి ఆదిలక్ష్మీ పూర్ణయ్య, ఎంపీడీవో జీవి సత్యనారాయణ, తహసీల్దారు ఎస్.సురేష్ తదితరులు పాల్గొన్నారు.



షుగర్ టెస్ట్ చేయించుకుంటున్న మంత్రి అంబటి



కోగంటివారిపాలెంలో హెల్త్‌కార్డులు పంపిణీ చేస్తున్న తహసీల్దారు



8వ వార్డులో వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

ఈకేవైసీ తప్పనిసరి



క్రోసూరు: పంటలు సాగు చేస్తున్న రైతులందరూ ఈ-క్రాప్ నమోదు, ఈకేవైసీ తప్పని సరిగా చేయించుకోవాలని ఏవో వి.వేణుగోపాల్ అన్నారు. క్రోసూరు ఆర్బీకేలో ఆయన రైతులతో మాట్లాడారు. మండలంలో ఇప్పటి వరకు వరి, పత్తి, మిరప ఇతర పంటలు 13,260 ఎకరాల్లో సాగవుతున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు 31 శాతం మాత్రమే ఈకేవైసీ నమోదు అయిందని తెలిపారు. ఈకేవైసీ అయితేనే రైతులకు ప్రభుత్వ రాయితీలు వర్తిస్తాయన్నారు. పంట నష్ట పరిహారం, ఇన్‌పుట్ సబ్సిడీ, సున్నా వడ్డీ పంట రుణాలు, పంటల కనీస మద్దతు ధర లభిస్తాయన్నారు.

క్రీడల్లోనూ రాణించాలి



సత్తెనపల్లి: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని హోలీ ఫ్యామిలీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ విజయా రాణి అన్నారు. పల్నాడు జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టీంకు 8 మంది విద్యార్థులు, ఎస్‌జీఎఫ్ అండర్ -17 గుంటూరు జిల్లా టీంకు ఇద్దరు పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో విద్యార్థులను అభినందించారు. హెచ్ఎం సిస్టర్ విజయా రాణి మాట్లాడుతూ విద్యార్థులు శిక్షణ పొంది జిల్లాస్థాయి పోటీల్లో రాణించాలన్నారు.ఈ కార్యక్రమంలో పీఈటీ ఎస్. అచ్చిరెడ్డి, రాజా పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

రెంటచింతల: మండల కేంద్రమైన రెంటచింతల గ్రామ శివార్లో ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న యువకుడు మృతి చెందినట్లు ఎస్ఐ సామేల్ రాజీవ్ కుమార్ బుధవారం తెలిపారు. దాచేపల్లి మండలం సారంగపల్లెకు చెందిన తోటపాటి ఆదినారాయణ(40) ఆదివారం మండలంలోని జెట్టిపాలెం గ్రామంలో మైసమ్మ అమ్మవారి ఆలయంలో పూజలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నాడు. తిరుగు ప్రయాణంలో రాత్రి 7.30 సమయంలో గుర్తు తెలియని వాహనం ముందు వెళ్తున్న ఆదినారాయణ ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. ఆదినారాయణ తలకు తీవ్ర గాయం కావడంతో వెంటనే గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం మృతి చెందినట్లు తెలిపారు.

కష్టాలు తెలుసుకుని పరిష్కరించే జగనే మళ్లీ కావాలి

అచ్చంపేటలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

అచ్చంపేట: నిరుపేదల కష్టాలు తెలుసుకుని పరిష్కరించే వైఎస్ జగన్‌మోహనరెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. స్థానిక సాయిబాబా కల్యాణ మండపంలో బుధవారం జరిగిన 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే మళ్లీ ఎందుకు కావాలి' అనే కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని, మాట్లాడారు. ఈ కార్యక్రమానికి మండల పార్టీ కన్వీనర్ చిల్కా చంద్రయ్య అధ్యక్షత వహించారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబులు ఒక్క మెడికల్ కాలేజీ అయినా తెచ్చారా అని ఎమ్మెల్యే నంబూరు ప్రశ్నించారు. జగన్ సీఎం అయిన తర్వాత 17 మెడికల్ కళాశాలలను మంజూరు చేయించి, 5 కళాశాలల భవనాలను పూర్తిచేశారని చెప్పారు. పిడుగురాళ్లలో మెడికల్ కళాశాల ముగింపు దశకు చేరుకుందని చెప్పారు. అవి పూర్తి కావాలంటే జగనే కావాలన్నారు. విద్య, వైద్యకోసం కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారని, గ్రామాలలో పాఠశాలల రూపురేఖలు మారిపోయాయని, పీహెచ్‌సీలో వైద్యసేవలు మెరుగు పడ్డాయని అందుకే జగన్ మళ్లీ కావాలన్నారు. దశాబ్దాలుగా పరిష్కారం కాని భూ సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్నారు. జగన్ సీఎం కావాలనడానికి లక్ష కారణాలున్నాయని, చంద్రబాబును ఎందుకు సమర్థించాలో ఒక్క కారణమైనా ఉందేమో ఆలోచించాలన్నారు. రుణమాఫీ చేశాడా... బాబువస్తే జాబు ఇచ్చాడా... ఆడపడుచుల డ్వాక్రా రుణాలు మాఫీ చేశాడా..ఒక్క ఐటీ కంపెనీ అయినా తెచ్చాడా... ప్రాజెక్టులు నిర్మించాడా.. పాఠశాలలు, వైద్యశాలలను బాగుచేశాడా ఏంచేశాడని సమర్థించాలో ఆలోచన చేయాలని ఎమ్మెల్యే నంబూరు కోరారు. ఈనెల 11 నుంచి ప్రజా ప్రతినిధులు ప్రతి ఇంటికి వెళ్లాలన్నారు. చేసిన సంక్షేమ, అభివృద్ధి పనులు వివరించి వారికి ధన్యవాదాలు చెప్పాలన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ చిల్కా చంద్రయ్య, ఎంపీపీ భూక్యా రజనీకృష్ణా నాయక్, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ సీహెచ్ ఎస్సార్కే సాయిరెడ్డి, లీడ్ క్యాప్ డైరెక్టర్ ఎక్కిరాల మురళి, వైఎస్ ఎంపీపీ గంగసాని బాబు, నెల్లూరి చంద్రబాబు, సర్పంచ్ కంబాల వీరబాబు, సొసైటి చైర్మన్ రామిశెట్టి రంగయ్య, మాజీ చైర్మన్ తుమ్మా చిన్నపరెడ్డి, జిల్లా కార్యవర్గసభ్యుడు సందెపోగు లక్ష్మణబాబు, మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ అంబటి నారాయణ, టౌన్‌పార్టీ అధ్యక్షుడు షేక్ సమరం, మైనారిటి నాయకులు షేక్ కమల్‌సైదా, బీరువాల జాని, ఎంపీటీసీలు షేక్ మెహిద్దీన్, తెల్లమేకల నాగరాజు, మహిళా నాయకురాలు లక్ష్మి పాల్గొన్నారు.

క్రీడా పోటీల్లో రాణించడం అభినందనీయం

మాచర్ల: ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో జరిగిన పోలీసు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ క్రీడా పోటీల్లో 200, 400 పరుగు పోటీలు, లాంగ్‌జంప్‌లో బంగారు పతకం సాధించిన హెడ్‌కానిస్టేబుల్‌ను ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఎస్కార్ట్ డ్రైవర్‌గా పనిచేస్తున్న రామకృష్ణ క్రీడా రంగంలో రాణించడం అభినందనీయమన్నారు. అనంతరం రామకృష్ణను సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన్న ఏసోబు, మాజీ మున్సిపల్ చైర్మన్ బోయరఘురామిరెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ నాయకులు ఆదినారాయణ పాల్గొన్నారు.

మంచిని చూడండి.. మనసారా ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే నంబూరు శంకరరావు
- 75 త్యాళ్లూరులో గడప గడపకు మన ప్రభుత్వం



మహిళకు సంక్షేమ కరపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

పెదకూరపాడు: ప్రతి కుటుంబానికి పెద్దన్నలా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న మంచిని చూసి ప్రజలు మనసారా ఆశీర్వదించాలని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కోరారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన 75 త్యాళ్లూరు గ్రామంలో బుధవారం నిర్వహించారు. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ ఫలాల తీరు గురించి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు సరిగ్గా అందుతున్నాయా..లేదా అని ఆరా తీశారు. గ్రామంలో రూ. 27.50 కోట్ల అభివృద్ధి, సంక్షేమం అందించామని ఎమ్మెల్యే నంబూరు తెలిపారు. రూ. 40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని, రూ. 75 లక్షలతో నిర్మించిన పాఠశాల అదనపు తరగతి గదులను ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్రోసూరు మార్కెట్ యార్డు చైర్మన్ ఈదా సాంబిరెడ్డి, ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య, గ్రామ సర్పంచ్ పరిశుద్ధ కుమారి, ఎంపీటీసీ అల్లం భవానీరెడ్డి, సొసైటీ చైర్మన్ కల్లి శ్రీనివాసరెడ్డి, చిర్రా శ్రీనివాసరెడ్డి, గుత్తికొండ శ్రీనివాసరెడ్డి, వజ్రాల శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ మస్తాన్ షరీఫ్ పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలు సాగుచేయాలి



రాజుపాలెం: ఖాళీగా ఉన్న పొలాల్లో ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని పల్నాడు జిల్లా వ్యవసాయాధికారి ఐ.మురళీ రైతులకు సూచించారు. గణపవరం రైతు భరోసా కేంద్రంలో ఈకేవైసీ నమోదు కార్యక్రమాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. ఆచార్య ఎన్‌జీ రంగ వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలు డాక్టర్ సుబ్బరామిరెడ్డి, డాక్టర్ విజయనందన్, డాక్టర్ ముకుందరావు, డాక్టర్ జీఎం యూ ప్రసాద్, డాక్టర్ రమేష్ రైతులతో మాట్లాడారు. పత్తి, మిరప పంటల్లో సమగ్ర యాజమాన్య పద్ధతులను వివరించారు. క్రోసూరు ఏడీఏ హనుమంతరావు, వ్యవసాయాధికారి పి.వెంకట నరసయ్య పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాల అమలు

- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు
- అబ్బూరులో గడప గడపకు మన ప్రభుత్వం



వృద్ధురాలికి సంక్షేమ లబ్ధి బ్రోచర్ అందిస్తున్న మంత్రి అంబటి

సత్తెనపల్లి: కులాలు, మతాలు, పార్టీలు, రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా, పారదర్శకంగా సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని అబ్బూరు గ్రామంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి సంక్షేమ లబ్ధిని మంత్రి అంబటి వివరించారు. పారదర్శకంగా సంక్షేమ పథకాల లబ్ధి చేకూరితే.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యుడు యర్రం వెంకటేశ్వర రెడ్డి, ఏపీ ఎడ్యుకేషనల్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ చైర్మన్ యనమాల నాగార్జున యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెండెం బాబూరావు, వైఎస్‌ఆర్ సీపీ సత్తెనపల్లి మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు, వ్యవసాయ సలహా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కళ్ల విజయ భాస్కరరెడ్డి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు అచ్యుత శివ ప్రసాద్, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు చిలకా జైపాల్, గ్రామ సర్పంచ్ గొలదారి అన్నపూర్ణమ్మ, మాజీ ఎంపీటీసీ మానుకొండ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.